క్లుప్తంగా

ఐకే1ఏ గని మేనేజర్‌కు కార్మికుల వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జైపూర్: మండలంలోని ఇందారం ఐకే–1ఏ గనిపై హెచ్‌ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల అనుమతి లేకుండా వరద బాధితులకు అందించే సహాయ నిధిని రికవరీ చేయొద్దని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. వరద బాధితులకు అందించే సహాయాన్ని సీఎస్‌ఆర్ నిధులు ద్వారా అందించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారవు సారయ్య, నాయకులు అనిల్ రెడ్డి, పెద్దన్న, కంబాల నర్సయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినోద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వినోద్‌కు బర్త్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి పాటు పడాలని వినోద్‌కు సీఎం సూచించారు. కాగా బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం



శ్యాంసుందర్‌రెడ్డిని సన్మానిస్తూ..

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి గోదావరి రోడ్‌లోని హరినిలయ కన్వెన్షన్‌లో రెడ్డి బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మందల శ్యాంసుందర్ రెడ్డి ఉత్తమ రైతుగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

'శోభాయాత్రలో అలజడి రేపితే పీడీ యాక్ట్'



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ

మంచిర్యాలక్రైం: నేడు జరగబోయే వినాయక శోభాయాత్రలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, వారిపై రౌడీషీట్‌తో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. మంగళవారం నిర్వహించే వినాయక నిమజ్జనం సందర్భంగా సాగే శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గతేడాది వినాయక నిమజ్జనం సందర్భంగా గొడవలకు పాల్పడిన హమాలివాడ, మజీద్‌వాడకు చెందిన ఆరుగురు ట్రబుల్ మంగర్స్‌ను, నలుగురు రౌడీ షీటర్లను ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. కొందరు పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సనత్ కుమార్, ఏఎస్సై వెంకన్నగౌడ్ ఉన్నారు.

స్వచ్ఛతపై కార్యక్రమాలు

మందమర్రిరూరల్: నేటి నుంచి 30వరకు మందమర్రి ఏరియాలో స్వచ్ఛతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో గల కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి విధానాలను అధికారులతో చర్చించారు. అధికారులకు పలు బాధ్యతలు అప్పగించారు. సమావేశంలో ఏఎస్‌వో రవీందర్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఐఈడీ రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, పర్యావరణ అధికారి ప్రభాకర్ ఉన్నారు.



చెన్నూర్: క్రేన్ సహాయంతో పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తున్న గణేశ్ విగ్రహం



శ్రీరాంపూర్‌కాలనీలోని యూత్ గణేశ్ మండలి నిమజ్జనంలో పాల్గొన్న పిల్లలు, యువకులు



మందమర్రిరూరల్: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



జైపూర్: గోదావరి బ్రిడ్జిపై గణపతి నిమజ్జనం



రామకృష్ణాపూర్: ఆర్‌కేపీలో నిమజ్జన వేడుకల్లో నృత్యం చేస్తున్న మహిళలు



నస్పూర్: నాగార్జునాకాలనీలో...



నస్పూర్: నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు



వినాయకుడి శోభాయాత్ర



వేమనపల్లి: వేషధారణలో చిన్నారులు

వినాయకా.. వీడ్కోలిక

నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు సోమవారం గంగమ్మ ఒడికి చేరాడు. భక్తులు బ్యాండు మేళాలు, డీజే చప్పుళ్లు, భజనలు, కోలాటాలు, నృత్యం చేస్తూ శోభాయాత్రగా 'వినాయకా వెళ్లిరా..' అంటూ వీడ్కోలు పలికారు. జై భోలో గణేశ్ మహారాజ్ కి జై.., గణపతి బప్పా.. మోరియా అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో లంబోదరుడిని సాగనంపారు. మహిళల మంగళహారతులు, అర్చకుల ప్రత్యేక పూజల అనంతరం సమీప చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజుల పాటు ఏకదంతుడితో పాటు పూజలందుకున్న లడ్డూను వేలం వేయగా పలువురు పోటీపడి దక్కించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



గణపయ్యను నిమజ్జనం చేస్తూ...



మంచిర్యాలరూరల్(హాజీపూర్): గుడిపేట పోలీస్ బెటాలియన్‌లో...



బెల్లంపల్లి పోచమ్మ చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు



రాళ్లపేట్ రోడ్ నంబర్-1లో శోభాయాత్రలో...



మంచిర్యాలఅర్బన్: శోభాయాత్రలో మహిళల కోలాటం



లక్సెట్టిపేట: కోలాటం ఆడుతున్న మహిళలు



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలో...



భీమారం: శోభాయాత్రలో భక్తులు



భీమిని: జగ్గయ్యపేటలో...



తాండూర్: శోభాయాత్రలో భక్తులు



బెల్లంపల్లిరూరల్: మాలగురిజాలలో...



ముల్కల్ల గంగవాడ పార్వతిపుత్ర బాలగణేశ్ మండలి శోభాయాత్రలో మహిళలు



బెల్లంపల్లి: రైల్వేకాలనీలో శోభాయాత్ర చేస్తున్న భక్తులు



గాయత్రి గణేశ్ మండలి వినాయక శోభాయాత్రలో మహిళల కోలాట ప్రదర్శన

లంబోదరుడి లడ్డూ వేలం

భీమిని: కన్నెపల్లి మండలంలోని నాయకునిపేట గ్రామపంచాయతీలోని మొక్కంపల్లి (కుర్మగూడెం)కి చెందిన జడ భీరయ్య వేలంలో రూ.51,216కు లడ్డూ దక్కించుకున్నాడు. లంబడి బోర్ర(కుర్మగూడెం) గ్రామానికి చెందిన గాదార్ల భీరయ్య వేలంలో రూ.16వేలకు కలశం దక్కించుకున్నారు.

చంద్రపెల్లిలో రూ.51 వేలు..

తాండూర్: మండలంలోని చంద్రపెల్లి గ్రామంలో కొమ్మ కొమురెల్లి దంపతులు రూ.51,116కు వేలంలో లడ్డూను కైవసం చేసుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ గణేశ్ మండలి వద్ద నిర్వహించిన వేలంలో అన్నమనేని సుధాకర్ రావు దంపతులు రూ.44,444 లడ్డూను కైవసం చేసుకోగా, లక్ష్మీదేవి వినాయక స్వాముల బంగారు ప్రతిమలను ఇందారపు భీమయ్య దంపతులు రూ.71,000కు కైవసం చేసుకున్నారు.

లక్సెట్టిపేటలో రూ.40వేలు..

లక్సెట్టిపేట: పట్టణంలోని ఆంధ్రాకాలనీ వినాయక భక్త మండలి వద్ద లడ్డూను వేలం వేయగా, రూ.40వేలకు తమ్మినీడి శ్రీనివాస్ దక్కించుకున్నారు.



లడ్డూ దక్కించుకున్న సుధాకర్‌రావు దంపతులు

బూర్గుపల్లిలో రూ.18.116...

భీమారం: మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో సేవాలాల్ సేనా గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూ వేలం నిర్వహించగా రూ.18,116కు అదే గ్రామానికి చెందిన సపోట తరుణ్ దక్కించుకున్నాడు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని విశ్వేశ్వరాలయంలో లడ్డూను తిరుమలేశ్ రూ.6 వేలకు దక్కించుకోగా, కలశం రూ.18,600 గణపురం వెంకన్న దక్కించుకున్నాడు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ముక్కెర రాకేశ్ (19) సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పెద్దంపేటకు చెందిన రాకేశ్ డిగ్రీ చదువుతూ తల్లిదండ్రులకు వ్యవసాయంలో సహకారంగా ఉంటున్నాడు. అయితే రాకేశ్‌కు, తల్లిదండ్రుల మధ్య జరిగిన గొడవ కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై అక్కడే ఉన్న గుర్తు తెలియని క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇంకా పోలీస్ కేసు నమోదు కాలేదు.

ఘనంగా ఓజోన్ దినోత్సవం

మంచిర్యాలఅర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఓజోన్ ప్రాముఖ్యతపై ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ వివరించారు.

గంజాయి సేవించిన ఇద్దరు యువకులు

- కుటుంబ సభ్యులకు అప్పగించిన బీట్ ఆఫీసర్

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీ శివారు వాటర్‌ట్యాంక్ వెనుకాల గంజాయి సేవించిన నలుగురు వ్యక్తులను అటవీ శాఖ బీట్ ఆఫీసర్ సంతోష్, రాజేందర్ గుర్తించారు. పట్టుకునే ప్రయత్నం చేయగా ఇద్దరు భయంతో పారిపోయారు. మరో ఇద్దరు దొరకడంతో బీట్ ఆఫీసర్లు బెదిరించి డబ్బులు చేసినట్లు తెలిసింది. అప్పటికే ఓ యువకుడు గంజాయి ఎక్కువ మోతాదులో సేవించి కిందపడిపోతుండగా మరో యువకుడు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న సదరు యువకుని కుటుంబ సభ్యులు బీట్ ఆఫీసర్ల జేబులు తడిపి వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై బీట్ ఆఫీసర్ సంతోష్‌ను సంప్రదించగా.. అటవీ సంరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తుండగా నలుగురు అనుమానాస్పదంగా కనిపించడంతో ప్రశ్నించినట్లు తెలిపారు. అప్పటికే గంజాయి సేవించి ఉడడంతో కుటుంబ సభ్యులను అప్పగించానని, వారి వద్ద డబ్బులు డిమాండ్ చేయలేదని తెలిపారు.

18న కలెక్టరేట్ ఎదుట ధర్నా

పాతమంచిర్యాల: భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే సంక్షేమ, ఇన్సూరెన్సు పథకాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. జాతీయ కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ, భవన నిర్మాణరంగం కార్మికులు సోమవారం జిల్లా కేంద్రంలో అడ్డా కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మిక సంక్షేమ బోర్డు స్కీంలను ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దని కోరారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా, నిరసన కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు మంతెన మల్లన్న, మేకల రామన్న, జాడి దేవరాజ్, పెయింటర్ సంఘం నాయకులు ఎం.డి సయ్యద్, సురేందర్, రాజేశ్వర్, శంకర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

తాండూర్: మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమీఖాద్రి ఖాన్ ఆధ్వర్యంలో తాండూర్ ఐబీ జామా మసీదులో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన ఖవ్వాలి కార్యక్రమం ఆకట్టుకుంది.

కబడ్డీ పోటీల విజేత బూరుగుపల్లి

వేమనపల్లి: మండల కేంద్రంలోని వేమన యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ పోటీల్లో బూరుగుపల్లి విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతి విజేతకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేణుమాదవ్ రూ.20వేల ప్రైజ్‌మనీ, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందజేశారు. రెండు రోజులు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో 27జట్లు తలపడ్డాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుబిడె మధుకర్, పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేషం, నాయకులు సాయి, లక్ష్మీకాంత్, బాపు, మొండి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు, రేపు గోపాల కలువల

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద 17వ తేదీ మంగళవారం, 18వ తేదీ బుధవారం రెండు రోజులు శ్రీకృష్ణ గోపాల కలువల వేడుకలను కనుల పండవగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు మేడారం తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో పనులు

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం జరిగే గణేశ్ నిమజ్జనం పనుల కోసం మున్సిపల్ నుంచి దాదాపుగా రూ.8లక్షల వరకు నిధులు కేటాయించి, పనులను చేపడుతున్నారు. కాలేజీరోడ్డులోని గోదావరి నది వద్ద నిమజ్జనం కోసం ప్రత్యేక లైట్ల ఏర్పాటుతో పాటు, జనరేటర్‌ను ఏర్పాటు చేసి, ముఖరం చౌరస్తా వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్టేజీ వద్ద ఒక జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. 36వార్డుల్లో గుంతలు పూడ్చడంతో పాటు, వినాయకులను తీసుకొచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు.

దోమల మందు పిచికారీ

మంచిర్యాలటౌన్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు సోమవారం జిల్లా కేంద్రంలోని సాయికుంట ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారీ చేపట్టారు.